ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జయశంకర్ భూపాలపల్లి ములుగు
5
గురువారం 17 అక్టోబరు 2024



కొండాపై అసంతృప్తి

- టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు
- తమ నియోజకవర్గాల్లో మంత్రి సురేఖ జోక్యంపై ఫిర్యాదు
- పరకాల, వరంగల్ తూర్పులో విభేదాలపై వివరణ
- పార్టీ అంతర్గత విషయాలపై రచ్చకెక్కవద్దని టీపీసీసీ హితవు

6



పేదల బతుకుల్లో వెలుగులేవీ?



నేడు అంతర్జాతీయ పేదరిక నిర్మూలనా దినోత్సవం

- రోజులు మారుతున్నా వీడని పేదరికం
- ఇప్పటికీ కూడు, గూడు కోసం లక్షలాది కుటుంబాల తండ్లాట
- పెరగని తలసరి ఆదాయం.. ఫలితమివ్వని పథకాలు
- పేదరిక నిర్మూలనకు పలు కార్యక్రమాల అమలు
- మహిళల భాగస్వామ్యంతో స్వయం సహాయక సంఘాలు

రోజులు గడిచిపోతున్నాయి.. ప్రభుత్వాలు మారుతున్నాయి.. సాంకేతికంగానూ ఎన్నో విప్లవాత్మక మార్పులు.. ఆర్థిక సంస్కరణలు వస్తున్నాయి. కానీ పేదల బతుకుల్లో మాత్రం వెలుగులు నిండటం లేదు. పేదరిక నిర్మూల కోసం ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా ఫలితమివ్వక.. తలసరి ఆదాయం పెరగక.. ఆర్థికంగా అట్టడుగున ఉండే కుటుంబాలు అక్కడే ఉండిపోతున్నాయి. ఇప్పటికీ కూడు, గూడు కోసం నిరంతరం శ్రమిస్తున్న లక్షలాది కుటుంబాలే ఇందుకు నిదర్శనం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సామాజిక ఆర్థిక సర్వే ఫలితాలు కూడా ఇదేచెప్పాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2011 నాటి సర్వే నాటికి.. నేటికీ పరిస్థితుల్లో అంతగా మార్పులేమీ లేవన్నది స్పష్టమైంది.

MEPMA (TS) SERP

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేదరికం..	గ్రామాల్లో 37.6 శాతం	పట్టణ ప్రాంతాల్లో 25.4 శాతం

ఇటీవలి రాష్ట్ర సామాజిక, ఆర్థిక సర్వే ప్రకారం

జిల్లా	తలసరి ఆదాయం	స్థానం
జయశంకర్ భూపాలపల్లి	రూ. 2,71,555	5
వరంగల్	రూ. 2,22,628	15
జనగామ	రూ. 2,17,277	19
మహబూబాబాద్	రూ. 1,99,588	22
ములుగు	రూ. 197,539	25
హనుమకొండ	రూ. 1,86,784	30

గ్రామీణ ప్రాంతాల్లో 37.6 శాతం, పట్టణ ప్రాంతాల్లో 25.4శాతం మంది పరిస్థితి 'పైన పటారం.. లోన లొటారం' అన్న చందంగా ఉందని వెల్లడైంది. గత దశాబ్దకాలంలో పట్టణాల్లో పెరిగిన మురికివాడల సంఖ్యే ఇందుకు ఉదాహరణగా కనిపిస్తోంది. అయితే 2011-12 జనగణన నాటి పరిస్థితులతో పోలిస్తే ప్రస్తుతం పేదరికం స్థాయిలు కాస్త తగ్గినట్టు స్పష్టమవుతోంది.

- హనుమకొండ, ఆంధ్రజ్యోతి

7

ఐటీఐ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కోర్సుల్లో చేరండి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఐటీఐ కాలేజీల్లో కొత్తగా ప్రవేశ పెట్టిన ఆరు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ రాహుల్‌శర్మ సూచించారు. కలెక్టరేట్‌లో ప్రాంతీయ ఉప సంచాలకులు, భూపాలపల్లి, కాజీపేట ఐటీఐ ప్రిన్సిపాల్స్‌తో ఆయన బుధవారం సమావేశమయ్యారు. ఐటీఐల్లో అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాలు, కళాశాలల్లో సౌకర్యాల కల్పన తదితర అంశాలను సమీక్షించారు. ప్రభుత్వ ఐటీఐల్లో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్, అడ్వాన్స్ మేషనింగ్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ కోర్సులను నూతనంగా ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. పదో తరగతి ఆపై విద్యార్హత కలిగిన విద్యార్థులు భూపాలపల్లి ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో నేరుగా గానీ ఐటీఐ. తెలంగాణ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో గానీ దరఖాస్తు చేసుకొని అడ్మిషన్లు పొందాలన్నారు. అలాగే భూపాలపల్లి కాలేజీలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆరో విడత ఇంటర్వ్యూ ద్వారా అర్హులైన విద్యార్థుల నుంచి అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈనెల 17 నుంచి 19 వరకు కాలేజీలో సంప్రదించా లన్నారు. సమావేశంలో ప్రభుత్వ ఉపాధి, శిక్షణ శాఖ ప్రాంతీయ ఉప సంచాలకుడు సీతారాములు, భూపాలపల్లి, కాజీపేట ఐటీఐ ప్రిన్సిపాల్ జూమ్లా నాయక్ పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

పట్టు వదలకుండా కేంద్రంతో పోరాడతాం

- మహాజాతరకు జాతీయ హోదా తెస్తాం
- మంత్రి సీతక్కతో కలిసి మేడారం శాశ్వత అభివృద్ధికి కృషి
- దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ
- కుటుంబ సమేతంగా వనదేవతల దర్శనం

6



మేడారంలో వనదేవతలను దర్శించుకుంటున్న మంత్రి సురేఖ

క్రైం కార్నర్

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన టిప్పర్

- అక్కడికక్కడే మృతిచెందిన బాలుడు
- మరో ఇద్దరి పరిస్థితి విషమం



వెంకటేశ్వర్‌రావు (ఫైల్)

వెంకటాపూర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాన్ని టిప్పర్ ఢీకొనడంతో ఓ బాలుడు దుర్మరణం పాలయ్యాడు. మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన వెంకటాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం జరిగింది. ఎస్సై జక్కుల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి మండలం పరశురాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జంగుపల్లి గ్రామానికి చెందిన పేరాల వెంకటేశ్వర్‌రావు(16) భూపాలపల్లి జిల్లా కాటారంలోని ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. అదే గ్రామానికి చెందిన జక్కరాజు జశ్వంత్ నర్సంపేటలో ఇంటర్ సెకండియర్, వేముల మణిదీప్ హనుమకొండలో ఇంటర్ ఫస్టియర్ చదువుకుంటున్నారు. దసరా సెలవులు ముగియగా హాస్టళ్లకు గురువారం వెళ్లేందుకు సిద్ధమవుతున్న ఆ ముగ్గురు షేవింగ్ చేయించుకోవడానికి ఒకే స్కూటీపై జంగుపల్లి నుంచి పెద్దాపూర్‌కు బయల్దేరారు. ఈక్రమంలో భూపాలపల్లి నుంచి బూర్గుపేట వైపు ఇటుకల తయారీ కోసం బ్రిక్స్‌పౌడర్ లోడుతో వెళ్తున్న టిప్పర్ వీరి స్కూటీని ఓవర్‌టేక్ చేయబోయి ఢీకొంది. దీంతో వెంకటేశ్వర్‌రావు అక్కడికక్కడే మృతిచెందాడు. జశ్వంత్, మణిదీప్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనాస్థలికి చేరుకున్న ఎస్సై సతీష్ 108వాహనం ద్వారా ఇద్దరు యువకులను భూపాలపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కుళ్లిన మృతదేహం లభ్యం

కాటారం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని నస్తూరుపల్లి సమీపంలోని అటవీప్రాంతంలో 353(సీ) జాతీయ రహదారిపై బైక్ అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకుపోయి కాళేశ్వరంలో బేకరీ నడిపిస్తున్న రాజస్థాన్‌కు చెందిన సోహైసింగ్ రాజ్‌పుత్ (25) మృతి చెందినట్లు పోలీసులు బుధవారం వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. సోహైసింగ్‌రాజ్‌పుత్ ఈ నెల 13న పనిమీద కాటారం మండల కేంద్రానికి వచ్చి రాత్రి తిరిగి వెళ్లాడు. నస్తూరుపల్లి సమీపంలో బైక్ అదుపు తప్పడంతో రోడ్డుకిందకు దూసుకుపోయి చెట్ల పొదల్లో పడి మృతి చెందాడు. అతడు కాళేశ్వరం తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు, బంధువులు గాలించారు. కాళేశ్వరం నుంచి కాటారం వరకు రోడ్డు వెంట వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదైంది. బుధవారం గేదెలను తోలుకుని అటవీప్రాంతానికి వెళ్లిన కాపరికి దుర్వాసన రావడంతో దగ్గరికి వెళ్లి చూడగా బైక్‌తో పాటు కుళ్లిన స్థితిలో మృతదేహం కనిపించింది. అతడి ద్వారా సమాచారం అందుకున్న కాటారం పోలీసులు వెంటనే కాళేశ్వరం పోలీసులకు కుళ్లిన మృతదేహం లభ్యమైన విషయాన్ని తెలియజేశారు. వారి ద్వారా సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి చూడగా మృతుడు సోహైసింగ్‌రాజ్‌పుత్‌గా గుర్తించారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష

మల్హర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కొయ్యూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ టెస్టులో దొరికిన ఇద్దరికి జైలు శిక్ష పడినట్లు ఎస్సై వడ్లకొండ నరేష్ బుధవారం తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఖమ్మంపల్లి, కొయ్యూర్ గ్రామానికి చెందిన కుమార్, రవిలు ఇటీవల పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ టెస్టులో మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు తేలగా పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిని భూపాలపల్లి కోర్టులో హాజరుపరచగా జడ్జి రాంచందర్‌రావు ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

భూపాలపల్లిలో..

భూపాలపల్లి కృష్ణకాలనీ (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి జూనియర్ సివిల్‌కోర్టు జడ్జి రాంచంద్రారావు రెండు రోజులు జైలు శిక్ష, రూ. వెయ్యి జరిమానా విధించినట్లు భూపాలపల్లి సీఐ డి.నరేష్‌కుమార్ వెల్లడించారు. భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని భాస్కర్‌గడ్డకు చెందిన బొల్లి లక్ష్మయ్య, కృష్ణకాలనీకి చెందిన కుమ్మరి ఎల్లయ్య డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డారన్నారు. దీంతో వారిని కోర్టులో హాజరుపర్చగా జడ్జి జైలు శిక్షతోపాటు జరిమానా విధించారు.



రోడ్డుపైనే 'అడ్డా'గోలుగా..

భూపాలపల్లిలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరుగుతోంది. జాతీయ రహదారిలో ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగాయి. వీటిలో అత్యధికంగా చోటుచేసుకున్నవి లారీల వల్లే. అయినా వాటిని నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే లారీలను విచ్చలవిడిగా నడుపుతూ అనేక మంది ప్రాణాలను డ్రైవర్లు బలితీసుకుంటుండగా మరోవైపు జాతీయ రహదా రినే అడ్డాగా మార్చుకొని వాటిని నిలిపి ఉంచడంపై స్థాని కు లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి దృశ్యమే భూపాలపల్లి-పరకాల మధ్య జాతీయ రహదారిపై బుధ వారం కనిపించింది. లారీలను డ్రైవర్లు వరుసగా భారీ సంఖ్యలో నిలిపి ఉంచారు. ఇలా చేయడం వల్ల రహదారి కి ఆటంకమై ప్రమాదాలకు కారణం కావచ్చని స్థానికులు అంటున్నారు.

- 'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ ఫొటోగ్రాఫర్, భూపాలపల్లి

నేడు ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడి పర్యటన

భూపాలపల్లి కలెక్టరేట్ (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ గురువారం పర్యటించను న్నారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో ఆయన సమావేశం కానున్నారు.

19న ములుగు జిల్లాకు కమిషనర్

ములుగు కలెక్టరేట్ (ఆంధ్రజ్యోతి): ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఐదుగురు కమిటీ సభ్యులు కుర్సం నీలాదేవి, రాంబాబునాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్ ఈనెల 19న ములుగు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు కలెక్టర్ దివాకర ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో వారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు హాజరుకావాలని కోరారు.

సామాజిక ఆర్థిక ముఖచిత్రం పుస్తకావిష్కరణ



ముఖచిత్రం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దివాకర

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ప్రణాళిక శాఖ రూపొందించిన తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ చిత్రం-2024 పుస్తకాన్ని కలెక్టర్ టీఎస్.దివాకర తన చాంబర్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన సమగ్ర సమాచారం ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. వ్యవసాయం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్‌తో సహా విభిన్న రంగాల ద్వారా రాష్ట్ర ఆర్థికస్థితిని, రాష్ట్ర వ్యూహాత్మక స్థానం, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, సహాయక విధానాలు, గణనీయమైన పెట్టుబడులు, ఆర్థికవృద్ధి, సామాజిక అభివృద్ధి, కీలక ఆర్థిక సూచికలను క్రోడీకరించి ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాల్లో మన రాష్ట్రం ఎలా పురోగమిస్తోందో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం-2024 తెలియజేస్తుందని అన్నారు. ఆర్థికవృద్ధి, ఉపాధి అవకాశాలను తెలియచేస్తూ ప్రణాళిక శాఖ ఈపుస్తకాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పుస్తకాన్ని రూ.150కు ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం ములుగులో పనివేళలో విక్రయిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి ఎం.ప్రకాశ్, డీపీఆర్వో రఫీక్, డిప్యూటీ ఎస్‌వో లక్ష్మీనారాయణ, డి.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రామప్ప.. కాకతీయుల అద్భుత కళాసృష్టి

- ప్రొఫెసర్ పాండురంగారావు





నీటిలో తేలియాడే ఇటుక గురించి వివరిస్తున్న ప్రొఫెసర్ పాండురంగారావు, పాల్గొన్న విద్యార్థులు

వెంకటాపూర్(రామప్ప), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కాకతీ యుల అద్భుత కళాసృష్టికి నిదర్శనం రామప్ప ఆలయమని ప్రొఫెసర్ పాండురంగారావు అన్నారు. రామప్పలో వరల్డ్ హెరిటేజ్ వలంటీర్ల శిక్షణ శిబిరం కొనసాగుతోంది. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్, భారత ఐకోమస్, కేంద్ర పురావస్తుశాఖ, పర్యాటకశాఖ భాగస్వా మ్యంతో కాకతీయ శిల్పకళ, కట్టడాలు, నిర్మాణం, అప్పటి సంస్కృతీ సంప్రదాయాలు తదితర అంశాలపై రెండోరోజు బుధవారం శిక్షణ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు విద్యార్థులకు అవగా హన కల్పించారు. ఉదయం 6.30 గంటలకు యోగాతో ప్రారంభ మైన శిక్షణలో ఉదయం 10గంటలకు కాకతీయుల జియో, ఇంజనీ రింగ్ నిర్మాణ సాంకేతికతపై ప్రసంగించారు. రామప్ప కళా సంప ద పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. కాకతీయుల ఈ అద్భుత సృష్టి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. అనంతరం యువత చేతుల్లో వారసత్వం, సామర్థ్యం పెంపుదల, శిక్షణ అనే అంశంపై ఆర్కిటెక్ కోఆర్డి నేటర్ మధుఓట్రే ప్రసంగించారు. మధ్యాహ్నం 2గంటల తర్వాత రామప్ప సరస్సును సందర్శించి ప్రకృతి అందాలను ఆస్వాదించారు. రెండో రిసోర్స్‌పర్సన్‌గా ప్రొఫెసర్ దేవాప్రతాప్ రామప్ప దేవాలయం నిర్మాణంలో ఏవిధమైన మెటీరియల్ ఎలా సెలెక్ట్ చేశారు. అలా చేయడానికి కావాల్సిన ప్లానింగ్, వివిధరకాల రాళ్ల యొక్క లక్షణాలను, వాటి స్ట్రెంగ్త్ గురించి వివరించారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం వలంటీర్లు రామప్ప దేవాలయాన్ని ప్రత్యక్షంగా చూడడం ద్వారా దేవాలయంలోని వివిధ రకాల డోలరైట్, సంధస్టోన్‌పై ఏవిధంగా చెక్కడం చేశారో, రాతి కంటిలివర్, నాగిని, రాగిణి బ్రాకెట్‌ఫిగర్స్ కామేశ్వర దేవాలయంలోని సంధ్బాక్స్ పునాదిని ప్రత్యక్షంగా చూపించారు. అయోధ్య రామాలయ నిర్మాణంలో అమలుచేసిన పునాది గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్టు సభ్యులు శ్రీధర్‌రావు, టూరిజం ప్రమోటర్ డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, యోగా గురువు రాంబాబు, వలంటీర్లు పాల్గొన్నారు.



లక్నవరం ఎకోపార్కు ఎదుట ట్రెయినీ ఎఫ్‌బీవోలు

లక్నవరాన్ని సందర్శించిన ట్రెయినీ ఎఫ్‌బీవోలు

గోవిందరావుపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్నవరం సరస్సును దూలపల్లి ఫారెస్ట్ అకాడమీ నుంచి 35 మంది ట్రెయినీ ఫారెస్టు బీట్ ఆఫీసర్లు (ఎఫ్‌బీవో) బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా వారు సరస్సు పరిసరాల్లో ఎనిమిది కిలోమీటర్ల ట్రెక్కింగ్, క్యాంపింగ్‌సైట్, స్లూస్ పాయింట్‌ను పరిశీలించారు. అదేవిధంగా ఎకో పార్కులో ఉన్న వివిధరకాల చెట్లు, తెల్లపునికి, నీటికానుగ వంటి వాటిపై పస్రా ఎఫ్‌ఆర్‌వో మాధవిశీతల్ వివరించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అకాడమీ ఎఫ్‌బీవో ట్రెయినీ కోఆర్డినేటర్ ఎం.వంశీకృష్ణ, పస్రా అటవీశాఖ అధికారులు వేణుగోపాల్‌రెడ్డి, టి.దీప్‌లాల్, సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లికుదురుకు చేరుకున్న సీఎం కప్ కాగడ ర్యాలీ



సీఎం కప్ కాగడ ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు విద్యార్థులు

నెల్లికుదురు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : సీఎం కప్ 2024 కాగడ ర్యాలీ మహబూబాబాద్ నుంచి నెల్లికుదురుకు బుధవారం చేరుకుంది. పాఠశాల విద్యార్థులు అధికారులు, రాజకీయనాయకులు, క్రీడాకారులు ర్యాలీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులు జాతీయ స్థాయిక్రీడలలో రాణించడానికి సీఎం కప్ ఉపయోగ పడుతుందన్నారు. గ్రామీణ ప్రాంత్ర యువకులలో దాగిఉన్న క్రీడనైపణ్యాలను వెలికి తీయడానికి సీఎం కప్ దోహదపడుతుందన్నారు. త్వరలో నిర్వహించే సీఎం కప్‌కు క్రీడకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై సీహెచ్ రమేష్‌బాబు, ఎంఈవో రాందాస్, పెటాటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెడుపల్లి ఐలయ్య, జిల్లా అధ్యక్షుడు కొమ్ము రాజేందర్, ప్రధాన కార్యదర్శి విజయ్‌చందర్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సత్యనారాయణ, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండెపోటుతో చిన్నారి మృతి

జమ్మికుంట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణానికి చెందిన నాలుగేళ్ల చిన్నారి గుండెపోటుతో మృతి చెందింది. ఈ సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకోగా బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది. జయశం కర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన మేడిపల్లి రాజు - జెమున దంపతులకు శ్రీయాన్వి (04) ఉన్నారు. జమ్మికుం టలోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ భార్యాపిల్లలతో ఇక్కడే నివాసం ఉంటున్నారు.



శ్రీయాన్వి (ఫైల్)

పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో చిన్నారి ఎల్‌కేజీ చదువుతోంది. ఎప్పటిలాగే మంగళవారం ఉదయం నిద్రలేచిన తర్వాత పాఠశాలకు వెళ్లేందకు రెడీ అవుతోంది. అప్పటి వరకు ఎంతో చలాకీగా ఉన్న చిన్నారి ఒక్కసారిగా కింద పడిపోయింది. ఆందోళనకు గురైన తల్లిదండ్రులు హుటాహుటిన హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు చిన్నారి ఊపిరితిత్తులో ఒక లేయర్ ఏర్పడిందని, దాని వల్ల శ్వాస సరిగా ఆడక గుండెపోటు వచ్చి మృతి చెందిందని నిర్ధారించారు. అప్పటి వరకు కళ్ల ముందు కదలాడిన తమ కుమార్తె ఇక తిరిగి రాని లోకాలకు వెళ్లిందంటూ తల్లిదండ్రులు రోదించిన తీరు అక్కడున్న వారందరినీ కలిచివేసింది.

ఇఫ్టూ విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ

ఇనుగుర్తి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఈనెల 20న ఇఫ్టూను టీయూసీఐలో విలీన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఇనుగుర్తి జీపీ ఆవరణలో బుధవారం ఇఫ్టూ జిల్లా నాయకుడు కందాల రంగయ్య ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాములు, యాక లక్ష్మి, ఉమ, ప్రసాద్, ఎల్లయ్య, శ్రీను, పార్వతమ్మ పాల్గొన్నారు.

పట్టు వదలకుండా కేంద్రంతో పోరాడతాం

- మహాజాతరకు జాతీయ హోదా తెస్తాం
- మంత్రి సీతక్కతో కలిసి మేడారం శాశ్వత అభివృద్ధికి కృషి
- దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ
- కుటుంబ సమేతంగా వనదేవతల దర్శనం

మేడారం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : పట్టు వదలకుండా కేంద్రంతో పోరాడి అతిపెద్ద గిరిజన కుంభమేళ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు జాతీయహోదా సాధించి తీరుతామని దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం ఆమె తన భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్‌తో కలిసి ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలోని వనదేవతల గద్దెలను దర్శించుకున్నారు. మనవడు శ్రీయాన్ష్ మురళీకృష్ణ పుట్టువెంట్రుకల మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రావు, అసిస్టెంట్ కమిషనర్ సునీత, మేడారం కార్యనిర్వహణ అధికారి రాజేంద్రం, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, పూజారులు కాక సారయ్య, కొక్కెర కృష్ణయ్య ఘన స్వాగతం పలికారు. గద్దెల వద్దకు చేరుకున్న మంత్రి, కుటుంబ సభ్యులు వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో అధికారులు, పూజారులు మంత్రి సురేఖకు అమ్మవార్ల పట్టు వస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

అనంతరం గద్దెల ప్రాంగణం వద్ద ఆమె మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిబాటలో నడుస్తోందని, రాష్ట్రం ఆర్థిక కష్టాలను గట్టెక్కాలని అమ్మవార్లను ప్రార్థించామన్నారు. రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీతోపాటు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆశయాల సాధనకు శక్తిసామర్థ్యాలను ప్రసాదించాలని కోరుకున్నానన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తొలి మహాజాతరను వైభవంగా జరిపించామన్నారు. మంత్రి సీతక్కతో కలిసి మేడారంలో శాశ్వత అభివృద్ధి పనులకు కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీసు, దేవాదాయ, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.



కొండా దంపతులకు ప్రసాదాలు అందిస్తున్న పూజారులు



వనదేవతలను దర్శించుకుంటున్న భక్తులు

మేడారంలో భక్తుల సందడి

మేడారం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): తాడ్వాయి మండలం మేడారం వనదేవతలు సమ్మక్క- సారలమ్మలను దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు బుధవారం భారీ సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. అమ్మవార్ల గద్దెలకు చేరుకొని పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, బెల్లం, చీరె సారెలు సమర్పించారు. కోరికలు తీరాలని మొక్కులు, ముడుపులు ముట్టజెప్పారు. సుమారు ఐదు వేల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

జనగామ మైనింగ్ ఏడీ సస్పెన్షన్

- రూ.5.12 కోట్ల సీనరేజీ ఛార్జీల రద్దు
- మహబూబ్‌నగర్‌లో పనిచేసిన సమయంలో ప్రైవేటు సంస్థకు లబ్ధి
- విచారణ చేసి చర్యలు తీసుకున్న అధికారులు

జనగామ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఓ ప్రైవేటు సంస్థకు లబ్ధి చేకూర్చేలా వ్యవహరించిన జనగామ జిల్లా గనులు, భూగర్భశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్‌కుమార్‌పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. గతంలో ఆయన మహబూబ్‌నగర్ జిల్లా ఏడీగా పనిచేసిన సమయంలో వారాహి అనే సంస్థకు అనుకూలంగా వ్యవహరించడంతో పాటు ప్రభుత్వానికి రావాల్సిన రూ.5.12 కోట్ల సీనరేజీ ఛార్జీలను రద్దు చేశారన్న ఆరోపణలపై ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది. వివరాల్లోకెళితే... మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలోని 118/పి సర్వేనంబర్‌లో వారాహి సంస్థ వెంచర్‌ను అభివృద్ధి చేసింది. ఈ క్రమంలో సంస్థకు చెందిన వ్యక్తులు పెద్ద మొత్తంలో బయటి నుంచి మట్టిని తీసుకువచ్చి ఆ స్థలంలో ఉన్న కాలువను పూడ్చివేసి కాలువ దిశను మళ్లించారు. దీనిపై ఈ ఫిబ్రవరి నెలలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. మీడియాను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి జరిగిన వ్యవహారాన్ని బయట పెట్టారు. దీంతో అప్పట్లో మీడియాలో కథనాలు సైతం వచ్చాయి.

స్పందించిన అప్పటి మహబూబ్‌నగర్ ఏడీ విజయ్‌కుమార్ అక్రమంగా మట్టి తరలించారన్న కారణంతో రూ.5.12 కోట్ల సీనరేజీ ఛార్జీలు చెల్లించాలని వారాహి సంస్థకు నోటీసులను జారీ చేశారు. కాగా.. విజయ్‌కుమార్ మహబూబ్‌నగర్ నుంచి జనగామకు బదిలీ కాగా దానికి ఒక్క రోజు ముందే గతంలో తాను ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేశారు. వారాహి సంస్థ రూ.5.12 కోట్ల సీనరేజీ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదంటూ గతంలో తాను ఇచ్చిన ఉత్తర్వులనే రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. మట్టిని బయట నుంచి అక్రమంగా తరలించలేదని, అక్కడ ఉన్న మట్టినే తవ్వి పోశారని రద్దు ఉత్తర్వుల్లో విజయ్‌కుమార్ పేర్కొన్నారు. కాగా.. దీనిపై సమగ్ర విచారణ జరపాలంటూ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మహబూబ్‌నగర్ ఆర్డీవో నవీన్, ఇరిగేషన్ ఈఈ ఉదయ్‌శంకర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కృష్ణారావు, మైనింగ్ డీడీ నర్సింహారెడ్డితో కూడిన ఫోర్‌మెన్ కమిటీని కలెక్టర్ నియమించారు. విచారణ చేసిన ఫోర్‌మెన్ కమిటీ మట్టి తరలింపులో అక్రమాలు జరిగాయని నిర్ధారించారు. అక్కడ ఉన్న మట్టి, బయట నుంచి తెచ్చి పోసిన మట్టి రంగు వేర్వేరుగా ఉండడాన్ని అధికారులు గుర్తించారు. దీనిపై ఫోర్‌మెన్ కమిటీతో పాటు మహబూబ్‌నగర్ కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ఈ నివేదిక ఆధారంగా ఏడీ విజయ్‌కుమార్‌ను సస్పెండ్ చేస్తూ గనుల శాఖ డైరెక్టర్ సురేంద్రమోహన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

జనగామ ఇన్‌చార్జ్ ఏడీగా రాఘవరెడ్డి

జనగామ గనుల శాఖ ఇన్‌చార్జ్ ఏడీగా యాదాద్రి భువనగిరి జిల్లా ఏడీ రాఘవరెడ్డికి ప్రభుత్వం బాధ్యతలను అప్పగించింది. జనగామ మైనింగ్ ఏడీగా పనిచేస్తున్న విజయ్‌కుమార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేయడంతో ఆయన స్థానంలో రాఘవరెడ్డికి బాధ్యతలను ఇస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు జనగామ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తించాలని గనుల శాఖ డైరెక్టర్ సురేంద్రమోహన్ ఆదేశించారు.



సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న సీఐ వేణు, సిబ్బంది

రూ.3.10 లక్షల నగదు అపహరణ

పట్టపగలే బైక్‌లో నుంచి డబ్బులు ఎత్తుకెళ్లిన దొంగలు

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కనురెప్పపాటులో బైక్‌లో నుంచి గుర్తుతెలియని దొంగలు రూ.3.10లక్షల నగదు ఎత్తుకెళ్లిన సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్‌లో బుధవారం చోటుచేసుకుంది. బాధితుడు, పోలీసులు తెలిపిన ప్రకారం... జిల్లాలోని జఫర్‌గఢ్ మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన మంద రాజు అనే రైతు ఇటీవల ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడంతో కొత్తగా క్రాప్ లోను తీసుకోవడానికి శివునిపల్లి బరోడా బ్యాంకు వచ్చాడు. రూ.1.10లక్షల రుణంకు సంబంధించిన డబ్బులు తీసుకున్నాడు. అక్కడి నుంచి నేరుగా యూనియన్ బ్యాంకు(ఆంధ్ర బ్యాంకు)కు వచ్చి బంగారం కుదువబెట్టి రూ.2లక్షలు లోను తీసుకున్నాడు. రెండు బ్యాంకులలో తీసుకున్న నగదు మొత్తం రూ.3.10లక్షల నగదును ప్లాస్టిక్ కవర్‌లో పెట్టుకొని తన బైక్ కవర్‌లో పెట్టుకున్నాడు.

మంద రాజు ఇంటికి వచ్చే క్రమంలో బుక్‌స్టాల్‌లో నోట్ పుస్తకాలు తేవాలని కుమార్తె కోరగా యూనియన్ బ్యాంకు వద్ద నుంచి సుమారు 200 మీటర్ల దూరం వచ్చి బుక్ స్టాల్ వద్దకు చేరుకుని బైక్‌ను నిలిపాడు. స్టాండ్ వేసి అడుగు ముందుకు వేసే క్రమంలోనే రెప్పపాటులో బ్లాక్ స్కూటీపై ఇద్దరు గుర్తు తెలియని దొంగలు వచ్చి బైక్‌లో నుంచి డబ్బుల కవర్ తీసుకొని ఉడాయించారు. బాధితుడు లబోదిబోమంటూ దొంగల బైక్ వెంట పరుగెత్తినా లాభం లేకుండా పోయింది. అక్కడున్న వారు వెంటనే పోలీస్‌స్టేషన్‌కు ఫోన్ చేయడంతో సీఐ జి.వేణు ఆధ్వర్యంలోని పోలీసు సిబ్బంది సంఘటన స్థలం వద్దకు చేరుకొని సమీపంలోని దుకాణాలలో గల సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించారు.

కాగా, డివిజన్ కేంద్రంలోని ఆంధ్ర బ్యాంకు సమీపంలో గుర్తు తెలియని ఐదుగురు వ్యక్తులు చోరీకి పాల్పడేందుకు ఉదయం నుంచి కాపుకాసినట్లు సమాచారం. బాధితుడు మంద రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జి.వేణు తెలిపారు.

ఆర్‌ఎంపీ వైద్యుడిపై కేసు నమోదు

నర్సింహులపేట, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తున్న ఓ ఆర్‌ఎంపీ వైద్యుడిపై కేసు నమోదైన ఘటన నర్సింహులపేట మండలంలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. నర్సింహులపేట మండలంలోని జయపురం గ్రామానికి చెందిన ఓ ఆర్‌ఎంపీ వైద్యుడు నిబంధనలకు విరుద్ధంగా ప్రాక్టీస్ చేస్తూ మందులు విక్రయిస్తున్నాడనే పక్కా సమాచారంతో వైద్య శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా డ్రగ్ ఇనిస్పెక్టర్ ఉమారాణి సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. బుధవారం ఉదయం ఉదయం నుంచి సాయం త్రం వరకు ఆర్‌ఎంపీ వైద్యుని ఇంట్లో సోదారులు నిర్వహించినట్లు సమాచారం. భారీ మొత్తం లో మందులు సీజ్‌చేసి, ఆర్‌ఎంపీ వైద్యుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉమారాణిని చరవాణిలో వివరణ కోరేందుకు ప్రయత్రించగా.. అందుబాటులో లేరు. కాగా, జయపురంలో ఆర్‌ఎంపీ వైద్యుని ఇంట్లో జిల్లా డ్రగ్ ఇనిస్పెక్టర్ సోదాలు నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న మండలంలోని పలు గ్రామాల ఆర్‌ఎంపీ వైద్యులు సెటర్లు క్లోజ్‌చేసి పరారవ్వడం విశేషం.

తేనెటీగల దాడి

ఒకరికి గాయాలు

కేసముద్రం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం విలేజ్‌లో బుధవారం వల్లందాసు ఎల్లయ్య తేనెటీగల దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. ఉదయం చేను వద్దకు వెళుతుండగా మార్గమధ్యలో ఒక్కసారిగా తేనెటీగలు ఆయనపై దాడి చేశాయి. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆయన్ను తొలుత మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి అక్కడి నుంచి వరంగల్‌కు తరలించారు.

శ్రీసీతారాములను దర్శించుకున్న కుసుమాంజలి

కొత్తగూడ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కొత్తగూడలో నూతనంగా వెలసిన శ్రీసీతారాములను పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క కోడలు కుంజ కుసుమాంజలి సూర్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం దర్శించుకున్నారు. స్వామివారికి పూజలు నిర్వహించారు. కొత్తగూడ, గంగారం మండలాల్లోని ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. గుంజేడులోని కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోలెం అనంతరావు కూతురు శారీ ఫంక్షన్‌లోపాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో కుసుమాంజలి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజలకష్టాలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, పీసీసీ సభ్యులు చల్లా నారాయణరెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ బానోత్ రూప్‌సింగ్, మాజీ సర్పంచ్‌లు మల్లెల రణధీర్, ఇర్ప రాజేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, సొసైటీ డైరెక్టర్ వజ్జ జంపయ్య, నాయకులు వేణు, ఐలయ్య, సయ్యద్, పాష, వెంకన్న, సిరిగిరి సురేష్, కుమార్, శ్రీను పాల్గొన్నారు.



కొత్తగూడలో శ్రీసీతారాములను దర్శించుకుంటున్న కుంజ కుసుమాంజలి సూర్య

బైక్ కొనివ్వలేదని యువకుడి ఆత్మహత్య



కుమారస్వామి(ఫైల్)

ఇనుగుర్తి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : అన్నకు బైక్ ఉందని, తనకూ బైక్ కొనివ్వాలని పట్టుబట్టి ఇంట్లో గొడవపడి క్షణికావేశంతో ఓ యువకుడు క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కాడబోయిన కుమార్ (24) ఈనెల 14న క్రిమిసంహారక మందు తాగగా, చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందాడు. కేసముద్రం ఎస్‌ఐ మురళీధర్‌రాజ్ తెలిపిన ప్రకారం. కాడబోయిన శ్రీను-సుజాత దంపతులకు ఇద్దరు కుమారులు సంతానం. అవివాహితుడైన చిన్న కుమారుడు కుమార్ ఇంటర్ పూర్తిచేసి ఇంటి వద్దనే ఖాళీగా ఉంటున్నాడు.

ఈనెల 14న ఉదయం తనకు బైక్ కొనివ్వాలని తండ్రి శ్రీనును పట్టుబట్టాడు. పంట అమ్మిన డబ్బులు వచ్చాక కొనిస్తానని శ్రీను చెప్పినప్పటికీ కుమార్ వినకుండా గొడవపడి ఇంట్లోంచి వెళ్లిపోయాడు. అదేరోజు మధ్యాహ్నం గుంటిచెరువు వద్ద పురుగుల మందు తాగినట్లు తన అన్న సందీప్‌కు ఫోన్‌చేసి చెప్పాడు. వెంటనే కుటుంబ సభ్యులు మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో అక్కడే ప్రైవేటు ఆస్పత్రికి మార్చారు. చికిత్సపొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వివరించారు.

'యూట్యూబ్ చానెల్‌పై చర్యలు తీసుకోవాలి'

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మున్నూరుకాపుల అస్తిత్వంపై మనోభావాలు దెబ్బతినేలా ఓ యూట్యూబ్ ఛానెల్ ప్రసారం చేయడం బాధకరమని, వెంటనే ఆ ఛానెల్ యాజమానిపై చర్యలు తీసుకోవాలని మున్నూరుకాపు సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి మద్దెల రమేష్, జిల్లా యువజన సంఘం అధ్యక్షుగు పిట్టల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ పెండ్యాల దేవేందర్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరుకాపు కులస్తులను వలసవాదులంటూ దూషిస్తూ యూట్యూబ్‌లో ప్రచారం చేయడం సరికాదన్నారు. వెంటనేఛానెల్ యాజమానిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేదాసు సుధాకర్, రావిశెట్టి చంద్రశేఖర్, మార్నేని కిరణ్‌కుమార్, శ్రీనివాస్, అవుల సతీష్, రామరాజు ఉపేందర్, చాపల వెంకన్న, ప్రవీణ్, శ్రీధర్ పాల్గొన్నారు.

● తొర్రూరు : మున్నూరు కాపుల మనోభావాలు దెబ్బతినేలా ప్రసారం చేసిన ఓ చానల్‌పై చర్యలు తీసుకోవాలని ఆ సంఘం ఆధ్వర్యంలో ఎస్సై ఉపేందర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మున్నూరుకాపు సంఘ అధ్యక్షుడు కొమ్ము దేవేందర్, భాస్కర్, శ్రీకాంత్, శివ, సునీల్, శేఖర్, గోపి, సంతోష్ ఉన్నారు.

20న ఆదర్శ రైతులకు అవార్డుల ప్రదానం

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరిస్తున్న జిల్లాలోని 20 మంది ఆదర్శ రైతులను పద్మశ్రీ ఐవి.సుబ్బారావు, రైతునేస్తం 2024 పురస్కారాలను ఈనెల 20న కృష్ణాజిల్లా ఆత్కూర్‌లోని స్వర్ణభారత్ ట్రస్టులో ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా నుంచి రైతులు తరలిరావాలని రైతునేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ పద్మశ్రీ ఎడ్లపల్లి వెంకటేశ్వర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ముఖ్యఅతిథులుగా పాల్గొని ఆదర్శ రైతులకు పురస్కారాలు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనదలిచిన రైతులు సెల్ : 97053 83666, 70939 73999 నెంబర్లకు ఫోన్‌చేసి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

కొండాపై అసంతృప్తి

- టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు
- తమ నియోజకవర్గాల్లో మంత్రి సురేఖ జోక్యంపై ఫిర్యాదు
- పరకాల, వరంగల్ తూర్పులో విభేదాలపై వివరణ
- పార్టీ అంతర్గత విషయాలపై రచ్చకెక్కవద్దని టీపీసీసీ హితవు



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ వైఖరిపై పార్టీలో అసంతృప్తి మరింత పెరుగుతోంది. ఈ క్రమంలోనే ఆమెపై ఫిర్యాదుల పర్వం కొనసాగుతోంది. తమ నియోజకవర్గాల్లో తలదూర్చుతున్నారని ఎమ్మెల్యేలు, ఓరుగల్లు నేతలు అసంతృప్తితో ఉన్నారు. మంగళవారం ఏఐసీసీ రాష్ట్ర వ్యవహరాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షికి ఫిర్యాదు చేయగా.. తాజాగా బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి మంత్రి తీరుపై ఫిర్యాదు చేయటం కాంగ్రెస్‌లో కలకలం రేపుతోంది. ఇప్పటికే తన వ్యాఖ్యలతో రాష్ట్రవ్యాప్తంగా వివాదస్పదంగా మారిన మంత్రి సురేఖ, సొంత జిల్లాలోని సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచి వ్యతిరేకత ఎదుర్కొంటుండటం రాజకీయవర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

ఎమ్మెల్యేల తిరుగుబాటు బావుటా..

మంత్రి కొండా సురేఖపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన తొమ్మిది మంది ఎమ్మెల్యేలు, ఓ ఎమ్మెల్సీతో పాటు ముగ్గురు డీసీసీ అధ్యక్షులు, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, కీలక నేతలు రెండు రోజులుగా వరుస ఫిర్యాదులు చేస్తున్నారు. మంగళవారం ఏఐసీసీ రాష్ట్ర వ్యవహరాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షిని కలిసిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షులు మంత్రి సురేఖ తమ నియోజకవర్గాల్లో తల దూర్చటమే కాకుండా, నామినేటెడ్ పదవులు కూడా తన అనుచరులకు ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి.. మంత్రి వైఖరితో పార్టీ తీవ్రంగా నష్టపోతోందని వివరించినట్టు సమాచారం. తమ నియోజకవర్గాల్లోని దేవాలయాల కమిటీలను కూడా తాము సూచించిన వారికి ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం అధిష్ఠానం చేరికలను ప్రోత్సహిస్తే, పార్టీలో చేరిన వారిని లక్ష్యంగా చేసుకుని కొండా దంపతులు ఇబ్బందులకు గురి చేసున్నారని ఆ ఫిర్యాదుల్లో పేర్కొన్నట్లు సమాచారం.

అలాగే పరకాల నియోజక వర్గంతో సంబంధం లేకపోయినా కావాలనే జోక్యం చేసుకుని, వర్గవిభేదాలను ప్రోత్సాహిస్తున్నారని, మంత్రి స్థాయిలో ఉండి గీసుగొండ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎస్‌హెచ్‌వో సీట్లో కూర్చోవటం, దసరా మరునటి రోజు ధర్మారం వద్ద ధర్నా చేయటం లాంటి వాటితో ప్రజల్లో పార్టీపై వ్యతిరేకత రావడానికి కారణమవుతున్నారని వివరించినట్లు తెలుస్తోంది. ఇందుకు స్పందించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ సీఎంతో చర్చించిన అనంతరం మంత్రితో కూడా మాట్లాడుతామని, భవిష్యత్తులో ఇలాంటివి జరుగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. పార్టీ అంతర్గత విషయాలపై రచ్చకెక్కవద్దని, అంతర్గతంగా మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని, కింది స్థాయి క్యాడర్ రెచ్చకొట్టే వాఖ్యలు చేయకుండా సమన్వయంతో పని చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు వారికి సూచించినట్లు తెలిసింది.

కొండాపై ఫిర్యాదు వెనుక ఉన్నదెవరు?

మంత్రి సురేఖ వైఖరిపై కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేయడం వెనుక ఎవరున్నారు? ఆ పెద్ద తల ఎవరనే చర్చ జరుగుతోంది. గీసుగొండ ఘటన తరువాత ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలందరిని ఏకతాటిపైకి తీసుకొవచ్చి, సురేఖపై ఫిర్యాదు చేయించేంత సాహసం ఎవరు చేశారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పరకాల, వరంగల్ పశ్చిమ, స్టేషన్‌ఘనపూర్, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో కొండా దంపతులు కొంత జోక్యం చేసుకున్న సంఘటనలున్నాయని, కానీ మరికొన్ని నియోజకవర్గాలకు ఏ మాత్రం సంబంధం లేకపోయినా మంత్రిపై ఫిర్యాదుకు ఆ ప్రాంత నేతలు ఎలా వచ్చారని కొండా వర్గీయులు ఆరా తీస్తున్నట్లుగా సమాచారం. వివాదాలకు చాల దూరంగా ఉండే ఓ ఎమ్మెల్యే కూడా అధిష్ఠానాన్ని కలిసిన వారిలో ఉండటం చర్చనీయాంశంగా మారింది. చివరకు ఓరుగల్లు రాజకీయాల్లో మంత్రి కొండా సురేఖ లక్ష్యంగా జరుగుతున్న పరిణామాలు ఎటు దారితీస్తాయోనన్న ఉత్కంఠ నెలకొంది.

పేద బతుకుల్లో వెలుగులేవీ?

- రోజులు మారుతున్నా వీడని పేదరికం
- ఇప్పటికీ కూడు, గూడు కోసం లక్షలాది కుటుంబాల తండ్లాట

హనుమకొండ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కాలం మారుతున్నా.. పరిస్థితులు మారుతున్నా.. పేదల జీవితాలు మాత్రం మారడం లేదు. సమాజంలో ఉన్న ఆర్థిక అసమానతల జాడలు నేటికీ కనిపిస్తున్నాయి. కోట్లాది కుటుంబాలు కూడు, గూడు, గుడ్డ లాంటి మౌళిక సదుపాయాలు లేక అల్లాడుతున్నాయి. ఇప్పటికీ అనేక మంది కనీసం ఒక్క పూట కూడా కడుపునిండా భోజనం దొరక్క ఆకలితో అలమటిస్తున్నారు. తలదాచుకునేందుకు సరైన నీడ లేక వేసారిపోతున్నారు. దశాబ్దకాలంలో పట్టణాల్లో పెరిగిన మురికివాడల సంఖ్యే ఇందుకు ఉదాహరణ. అయితే జనాభ గణన జరిగిన 2011-12 సంవత్సరంతో పోల్చితే మాత్రం కొద్ది మేరకు పేదరికం స్థాయిలు కొంత మేరకు తగ్గినట్టు స్పష్టమవుతోంది. కేంద్ర ప్రభుత్వ నిర్వహించిన ఆర్థిక, సామాజిక తాజా సర్వే ప్రకారం 2011-12లో గ్రామీణ పేదరికం 39.4 శాతం, పట్టణ పేదరికం 38.1 శాతం ఉండగా 2022-23 సంత్సరం నాటికి పేదరికం 37.6 శాతం, పట్టణ పేదరికం 25.4 శాతం ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్షలాది కుటుంబాల పరిస్థితి ఇంకా అట్టగునే ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన సర్వేలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన సామాజిక ఆర్థిక సర్వే ప్రకారం ఉమ్మడి వరంగల్ జిల్లాని మెజారిటీ ప్రజలు పేదరికంలోనే మగ్గుతున్నారు. నెలకు రూ. 10వేల కన్నా తక్కువ ఆదాయం ఉండి, పెద్దగా భూమికానీ, సొంతానికి వాహనం కానీ లేని గ్రామీణులను పేదల కింద పరిగణిస్తారు. గురువారం అంతర్జాతీయ పేదరిక నిర్మూలనా దినోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేదరికం స్థాయిలు, అందుకు కారణాలు, పేదరికం నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై ప్రత్యేక కథనం.

తలసరి ఆదాయంలో అట్టడుగున

ఒక దేశం లేదా భౌగోళిక ప్రాంతంలో ఒక వ్యక్తి సంపాదించిన డబ్బుకు కొలమానంగా తీసుకునే తలసరి ఆదాయం.. జనాభా జీవన ప్రమాణం జీవన నాణ్యతను అంచనా వేయడానికి ఉపయోగించబడుతుంది. అలాంటి తలసరి ఆదాయం విషయంలో ఉమ్మడి వరంగల్ మిగతా జిల్లాల కన్నా వెనుకబడి ఉంది. ఇటీవల నిర్వహించిన రాష్ట్ర సామాజిక, ఆర్థిక సర్వే గణాంకాల ప్రకారం తలసరి ఆదాయంలో జయశంకర్ భూపాలపల్లి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా కాస్త ముందుంది. ఆ జిల్లా రూ.2,71,555తో రాష్ట్రంలో ఐదో స్థానంలో ఉండగా.. హనుమకొండ జిల్లా రూ.1,86,784తో అన్నిటికన్నా అట్టడుగున 30వ స్థానంలో ఉంది. ములుగు జిల్లా రూ. 197,539తో 25వ స్థానంలో, రూ. 2,17,277 తలసరి ఆదాయంతో జనగామ 19వ స్థానంలో ఉంది. ఇక వరంగల్ జిల్లా రూ. 2,22,628తో 15వ స్థానం, మహబూబాబాద్ జిల్లా రూ.1,99,588తో 22వ స్థానంలో ఉంది.

పేదరిక నిర్మూలన దిశగా..

గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు 2000 సంవత్సరం నుంచి ఊపందుకున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా ప్రత్యేక కార్యాచరణను చేపట్టాయి. ఇందులో భాగంగా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తునాయి. 2000 నుంచి గ్రామీణ నిరుపేద నిర్మూలనా సంస్థ (సెర్ప్), పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో పేదలను గుర్తించడం మొదలైంది. అయితే పేదలను భాగస్వామ్య పద్ధతిలో పేదల ద్వారానే గుర్తించే విధానాన్ని (పీఐపీ) అమలు చేస్తున్నారు. పేదలంటే ఎవరు? ఎలాంటి వారిని పేదలంటారు? అనేవి గుర్తించి వర్గీకరించారు. మొదటి కేటగిరి అత్యంత నిరుపేదలు, రెండోది పేదలు. మూడోది పేదలు కానివారు. మొదటి రెండు కేటగిరీలు లక్ష్యంగా ఆ కుటుంబాల్లో మహిళలందరినీ మొదట సాచురేషన్ మోడ్‌లో పేదరిక నిర్మూలన కార్యక్రమాలను అమలు చేయడం భాగస్వాములను చేయడం మొదలు పెట్టారు.

నేడు అంతర్జాతీయ పేదరిక నిర్మూలనా దినోత్సవం



సంఘటితంగా సత్ఫలితాలు..

పేదరిక నిర్మూలన అనేది వ్యక్తిగతంగా కాక సంఘాల ద్వారా సంఘటితంగానే సాధ్యమవుతుంది. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా కార్యక్రమాలను చేపట్టాయి. కుటుంబాల్లో కీలకమైన మహిళలు లక్ష్యంగా తీసుకుని వారికి ఆర్థికంగా, సామాజికంగా సుస్థిరతను సాధించగలిగితే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్న వ్యూహంతో స్వయం సహాయ సంఘాలను ఏర్పాటు చేశారు. సంస్థాగత నిర్మాణంలో భాగంగా పది నుంచి పదహేను మంది సభ్యులతో సంఘాలను రూపొందించారు. వారిని ఆర్థిక స్వావలంబన వైపు నడిపే దిశగా ప్రోత్సహించారు. తొలుత వాడలు, ఆతర్వాత గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో సమాఖ్యలను ఏర్పాటు చేశారు. దాంతో ఆయా స్థాయిల్లో అధికారులు, కలెక్టర్లు సమావేశాలకు హాజరవడంతో సమస్యల పరిష్కారం సులువైంది. అలాగే సంఘాలు సమర్థవంతంగా పనిచేసేలా సామర్థ్యాల పెంపు శిక్షణనిచ్చారు. ఇతరులపై ఆధారపడకుండా ప్రభుత్వం అందించే సాయంతో ఆర్థిక సుస్థిరతను ఎలా సాధించాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ చర్యలతో కొంతమేర సత్ఫలితాలు వచ్చాయన్నది గణాంకాలు చెబుతున్నాయి.

బ్యాంకుల అనుసంధానం

ఎంత చేసినా డబ్బులు అవసరం కనుక పేదరికం నుంచి బయటపడటానికి అవసరమైన ఉపాధి అవకాశాల కల్పనకు గాను ప్రతీ మండలానికి సీడ్ క్యాపిటల్ కింద రూ.80లక్షల వరకు ఇచ్చారు. వీటిని సంఘాలు రొటేషన్ చేసుకుంటూ సుస్థిర ఆదాయ కల్పనకు బాటలు వేసుకుంటున్నాయి. దీంతో ప్రతీ మండలం సంఘాలు రూ. 2 నుంచి రూ. 3 కోట్ల వరకు టర్నోవర్ చేసుకునే స్థాయికి చేరుకున్నాయి. కొన్ని మండలాల టర్నోవర్ అయితే రూ. 5 కోట్ల వరకు ఉంది. అయితే ఈ డబ్బుతోనే సరిపెట్టకుండా ఆర్థికంగా మరింత ముందుకు వెళ్లేందుకు వీలుగా ఈ సంఘాలను బ్యాంకులతో కూడా అనుసంధానం చేశారు. ప్రతీ సంవత్సరం ఆదాయాభివృద్ధి కోసం రూ.10కోట్ల వరకు బ్యాంకులు రుణాలిస్తున్నాయి. తద్వారా సంఘాల్లోని సభ్యులు తమకు తెలిసిన వృత్తి ఆధారంగానే ఉపాధి అవకాశాలు కల్పించుకుంటున్నాయి. ఇంతటితో సరిపెట్టుకోకుండా రెండేళ్లగా గ్రామ సంఘానికి 80 కుటుంబాలు కచ్చితంగా పేదరికం నుంచి బయటకు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం 'లక్‌పతి దీదీ యోజన' కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రతీ గ్రామ సంఘంలో 80 మంది ఒకటికన్నా ఎక్కువ ఉపాధి మార్గాలను చేపట్టేలా ప్రోత్సహిస్తున్నారు. తద్వారా గతంలో కన్నా ఇప్పుడు గ్రామ స్థాయిలో సంఘాల ద్వారా మెరుగైన ఉపాధిని పొందుతున్నారు. తద్వారా పేదరికం నుంచి కొంతమేరకైనా తగ్గుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1800లకుపైగా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. ప్రస్తుతం ఇవి సమర్థవంతంగా పని చేస్తున్నాయి. బ్యాంకులు కూడా ఒక్కో మండల సమాఖ్యకు కుటీర పరిశ్రమల స్థాపనకు రూ 20 కోట్ల వరకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు వస్తున్నాయి.



పేదరిక నిర్మూలన కోసం..

గ్రామీణ పేదరిక నిర్మూలనతో పాటు పట్టణాల్లో పేదరిక నిర్మూలన కోసం పలు కార్యక్రమాలు అమలవుతున్నాయి. పట్టణపేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, స్వయం ఉపాధి కార్యక్రమం (ఎస్ఈపీ), బ్యాంకు రుణాలు, వీధి విక్రయదారుల పథకం (పీఎంఎస్‌విఏ నిధి), ఇందిరా మహిళా శక్తి పథకం అమలు అవుతున్నాయి. వీటి ద్వారా కోట్లాది రూపాయల టర్నోవర్‌తో స్వయం ఉపాధి కల్పన జరుగుతోంది.



గిజిగాళ్ల గూళ్లు.. అదిరెన్..

గిజిగాడుగా పిలుచుకునే బయవీవర్ అనే పిట్ట గూడు నిర్మించుకునే విధానం ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. గడ్డిపుల్లలను ఒక్కొక్కటిగా సేకరించి గూడును నిర్మించి అందులో ఆకులను పేర్చుకుంటుంది. ముచ్చటగొలిపే ఆ గూడును పూర్చిచేసేందుకు ఆ పిట్టకు చాలారోజుల సమయం పడుతుంది. ఈ పక్షులు ఒకే చెట్టుకు పదుల సంఖ్యలో గూళ్లను ఏర్పాటు చేసుకుంటాయి. ఇలా హనుమకొండ కాజీపేట దర్గా ఇందిరమ్మ కాలనీలో ఓ చెట్టుపై గిజిగాళ్లు సందడి చేశాయి.

- ఫొటోలు : 'ఆంధ్రజోతి' స్టాఫ్ ఫొటోగ్రాఫర్, వరంగల్

ఘనంగా వీణ, వాణి పుట్టినరోజు


అవిభక్త కవలలతో కేక్ కట్‌చేయించిన తల్లిదండ్రులు, అధికారులు


వీణ, వాణికి కేక్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

దంతాలపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): అవిభక్త కవలలు వీణ, వాణీ పుట్టినరోజు వేడుకలను వారి స్వగ్రామమైన మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని బీరిశెట్టిగూడెంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బీరిశెట్టిగూడేనికి చెందిన మారగాని మురళి-నాగలక్ష్మి దంపతుల కుమార్తెలైన వీణ, వాణి ప్రస్తుతం హైదరాబాద్ చైల్డ్‌హోం సంరక్షణలో ఉంటూ సీఏ చదువుతున్నారు. బుధవారం వారి 22వ పుట్టినరోజు కావడంతో హైదరాబాద్ చైల్డ్‌హోం అధికారులు సఫీయా, సోమలక్ష్మి సంరక్షణలో అవిభక్త కవలలను స్వగ్రామానికి తీసుకొచ్చి వేడుకలు నిర్వహించారు. జిల్లా చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, దంతాలపల్లి తహసీల్దార్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించిన అనంతరం తిరిగి చైల్డ్‌హోం అధికా రులు వారిని హైదరాబాద్ తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది చంద్రశేఖర్, ఎంపీడీవో వివేక్‌రామ్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్‌స్వామి, ఎంపీవో అప్సర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

పేదరికాన్ని జయించి.. చదువులో రాణించి..

- టీచర్ ఉద్యోగం సాధించిన సింధూజ
- ఆర్థిక ఇబ్బందులను ఇబ్బందులను అధిగమించి కొలువు బాటలో..
- ఉపాధ్యాయుడి ప్రోత్సాహంతో విజయం


తోలెం సింధూజ

కొత్తగూడ, అక్టోబరు 16 (ఆంధ్ర జ్యోతి) : ఆమెది నిరుపేద కుటుంబం. మూడేళ్ల వయస్సులో తండ్రిని కోల్పోయింది. రెక్కల కష్టాన్ని నమ్ముకున్న తన తల్లి తనపై పెట్టుకున్న నమ్మకానికి 'కొలువు' రూపం ఇచ్చింది. నాన్నలేడన్న బాధను దిగమింగుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి.. తన ఉపాధ్యాయుడి ప్రోత్సాహంతో ఉన్నత విద్యనభ్యసించి.. టీచర్ కొలువు కొట్టేసి ఆదర్శంగా నిలిచింది తోలెం సింధూజ. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఉమ్మడి మండలంలోని పుట్టల భూపతి గ్రామానికి చెందిన తోలెం సారయ్య-రజిత దంపతులకు కుమార్తె సింధూజ, కుమారుడు రఘు ఉన్నారు. సింధూజకు మూడేళ్ల వయసున్నప్పుడు తండ్రి సారయ్య చనిపోవడంతో తల్లి రజిత కూలీ పనులు చేసి ఆమెను చదివించింది. ఇక సింధూజకు పద్నాలుగేళ్ల వయసులో ఉన్నప్పు డు ఆమె తమ్ముడు రఘు అనారోగ్యంతో మృతి చెందాడు. అయినా ఆత్మస్థైర్యం కోల్పోకుండా.. తొలినుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నా.. ఆర్థిక ఇబ్బందులున్నా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంది. అయితే పదో తరగతిలో ఉన్నప్పుడు కుటుంబ పరిస్థితుల కారణంగా కొన్ని రోజులపాటు సింధూజ చదువు మానేసింది. కానీ ఉత్తమ మార్కులు సాధించే సింధూజ చదువు మానేసిందని తెలుసుకున్న ఉపాధ్యాయుడు వాసం వీరస్వామి ఆమె ఇంటికి వెళ్లి చదువుతోనే భవిష్యత్తు ఉంటుందని కౌన్సెలింగ్ ఇచ్చి చదువువైపు మళ్లించారు. ఆ తర్వాత గంగారంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 2018లో 10వ తరగతి పూర్తిచేసిన సింధూజ 2020లో నర్సంపేటలో త్రివేణి కళాశాలలో ఇంటర్, 2022లో భద్రాచలంలోని ప్రభుత్వ గిరిజన డైట్ కళాశాలలో టీటీసీ పూర్తి చేసింది. ఐబీటీ రామయ్య కోచింగ్ సెంటర్‌లో 2023లో మూడునెలలు డీఎస్సీ కోచింగ్ తీసుకుంది. అలా ఉపాధ్యాయుడు వాసం వీరస్వామి.. సింధూజ ఉపాధ్యాయురాలి కొలువు కొట్టే వరకు ఆమెను ప్రోత్సహించారు. కొలువు కొట్టే క్రమంలో సింధూజ ఆయన మార్గదర్శకాలను తూచతప్పకుండా పాటించి విజయం సాధించింది. బుధవారం ఆమె కొత్తగూడ ఉమ్మడి మండలంలోని మర్రిగూడెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు స్వీకరించింది. ఆ గ్రామంలో ఉద్యోగం పొందిన మొదటి యువతిగా సింధూజను గ్రామస్థులు అభినందించారు.

అమ్మవారిని దర్శించుకున్న చీఫ్ విప్


అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ దంపతులు

వరంగల్ కల్చరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): చారిత్రక భద్రకాళి అమ్మవారిని ప్రభుత్వ చీఫ్ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఆలయానికి వచ్చిన వారికి ఆలయ ప్రధానార్చకుడు శేషు, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆది శ్రీనివాస్ దంపతులు వల్లభ గణపతి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు వారికి అమ్మవారి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

మిద్దె తోట.. ఆరోగ్య పంట

- సేంద్రియ విధానంలో పెంపకంపై నగరవాసుల ఆసక్తి
- ఇంటికి సరిపడా కూరగాయలు మిద్దెతోటలోనే లభ్యం
- పచ్చదనాన్ని ఆస్వాదిస్తూ ఉత్సాహంగా పెంపకం

ఇంటిపైన తీరొక్క కూరగాయల సాగు


ఇంద్రారెడ్డి ఇంటి మిద్దెపై పెంచుతున్న పూలు, కూరగాయల మొక్కలు



హనుమకొండ కలెక్టరేట్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మార్కెట్‌లో ప్రస్తుతం రూ.600పెట్టినా వారానికి సరిపడా కూరగాయలు వచ్చే పరిస్థితి లేదు. రోజురోజుకు పెరుగుతుతున్న జనాభాకు తోడు కూరగాయల ఉత్పత్తి తగ్గుతుండటం, ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుండటం ధరల పెరుగుదలకు కారణమవుతోంది. కోతులు, వణ్యప్రాణులు, పక్షులతో ఇబ్బందితోపాటు మార్కెటింగ్ సమస్యలతో రైతులు కూరగాయల సాగుపై దృష్టి పెట్టడం లేదు. వీటికి తోడు చీడపీడల బెడద ఎక్కువవడం వాటిని నియంత్రించేందుకు క్రిమిసంహారక మందులను వినియోగిస్తుండటంతో కూరగాయలు విషపూరితమై ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో చాలా మంది నగర, పట్టణ ప్రజలు సేంద్రియ పద్ధతిలో సాగయ్యే పంట ఉత్పత్తులపై ఆసక్తి చూపుతున్నారు. కొందరైతే మిద్దె, పెరటి తోటలను పెంచుతున్నారు. రసాయన ఎరువులు వాడకుండా వంటింటి వ్యర్థాలను పోగు చేసి సేంద్రియ ఎరువులుగా మార్చి కూరగాయల మొక్కలు పెంచుతున్నారు. అంతర్జాలం వేదికగా చీడపీడల గురించి తెలుసుకుంటూ వాటికి విరుగుడుగా కషాయాలను తయారుచేస్తూ దిగుబడి పొందుతున్నారు. పెరటి, మిద్దె తోటల్లో పనితో వ్యాయామంగా ఉండటంతో పాటు పచ్చని మొక్కల మధ్య గడపడంతో ఉత్సాహంగా ఉంటోందని, పచ్చని స్వచ్ఛమైన గాలి కూడా తమకు అందుతోందని నగరంలో మిద్దెతోటలు సాగుచేస్తున్న వారు పేర్కొంటున్నారు.

పట్టణాల్లో పెరుగుతున్న మిద్దెతోటల సాగు

గతంలో వేళ్లమీద లెక్కపెట్టే విధంగా ఇళ్లపైన కూరగాయలు, పూలమొక్కలు సాగుచేసేవారు. ప్రస్తుతం మారుతున్న పరిస్థితుల్లో మేడపైన వీటిని పెంచుతున్న సంఖ్య ఇప్పుడు వేలల్లోకి చేరింది. హనుమకొండ, వరంగల్, కాజీపేట పట్టణాల్లో సుమారు 500మందికి పైగా సాగు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2వేలకు పైగా కూరగాయలు, పూలమొక్కలు సాగుచేస్తున్నట్టు సమాచారం. కొందరు పల్లెల్లో ఇంటి ఆవరణలో ధరలు ఎక్కువగా ఉండే వాటిని పండిస్తూ ఇంటి అవరాలకు వాడుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పట్టణాల్లోని ఇళ్లలో ఈ తరహా పెరటి తోట సంస్కృతి పెరిగితే కూరగాయల పరంగా ఆర్థిక భారం తగ్గుతుంది.

ఎవరైనా పండించొచ్చు..

టమాట, వంకాయ, బీర, దొండ, సొరకాయ, గోరుచిక్కుడు, బెండ లాంటి కూరగాయలు, పాలకూర, చుక్కకూర, గోంగూర, పుదీన, కరివేపాకు, కొత్తిమీర లాంటి ఆకుకూరలు ఇంటి ఆవరణలో, మేడపైన సులభంగా సాగు చేసుకోవచ్చు. వీటిని పెంచడం ఏమంత కష్టం కాదు. ఒక్కసారి మంచి మట్టిని, సేంద్రియ ఎరువులను వాడి విత్తనాలు వేసి అవసరాన్ని బట్టి నీళ్ల అందిస్తే 20 నుండి 30రోజుల వ్యవధిలోనే తాజా కూగరాయలు అందుబాటులోకి వస్తాయి. కొన్ని కొన్ని కుండీల్లో తక్కువ చోటులో పెరిగే మొక్కలు లభ్యమవుతున్నాయి. 60చదరపు అడుగుల నుంచి 100 చదరపు అడుగుల్లో అయితే తీరొక్క కాయగూరలను వేసుకోవడం సులభం.

హైదరాబాద్ తరహాలో జిల్లాల్లో కిట్‌లు అందిస్తే మేలు..

హైదరాబాద్ పట్టణంలో మిద్దెతోటల సాగుకు ప్రభుత్వం నుంచి తోడ్పాటు అందుతోంది. రూ.6వేల విలువైన కిట్‌ను రూ.3వేలకు అందిస్తున్నారు. ఇందులో కొన్ని రకాల విత్తనాలతోపాటు మొక్కల సంచులు, నీళ్లను పోసే పరికరం, సేంద్రియ ఎరువులు, సూచనలు, జాగ్రత్తలపై కరపత్రాలను ఇస్తున్నారు. ఇలాంటి ప్రోత్సాహకాన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వం అందిస్తే ఇళ్లలో కూరగాయల పెంపకం పెరిగే అవకాశం ఉంటుంది.


నందనవనాన్ని తలపిస్తున్న ఇంద్రారెడ్డి ఇల్లు

మొక్కల పెంపకం నాకు మక్కువ



పచ్చదనమంటే చాలా ఇష్టపడతా. నగరంలో ఉంటున్నందున ఇంటిపైన గ్రీనరీ ఏర్పరుచుకోవాలన్న ఆలోచన వచ్చింది. కూరగాయలు, పూలమొక్కలు పెంచితే ఇంట్లోకి అవసరంతోపాటు నా అభిరుచికి తగ్గట్టు ఉంటుందని ఇంటిపైన, ఇంటి చుట్టు 70రకాల పూలమొక్కలతో పాటు కూరగాయలైన బీర, సొర, కాకర, పొట్లకాయ, వంకాయ, టమాట, మిర్చితోపాటు తోటకూర, చుక్కకూర, పుదీన, పాలకూర, కొత్తిమీర లాంటివి పెంచుతున్నా.

జన్నపురెడ్డి ఇంద్రారెడ్డి, ప్రశాంత్‌నగర్, హనుమకొండ

వైద్య విద్యార్థులకు తప్పని వెతలు

- భూపాలపల్లి మెడికల్ కాలేజీలో వంద మంది
- హాస్టల్ ఏర్పాటులో అధికారుల జాప్యం
- సెలవులు ముగిసినా స్పందన కరువు
- ఇళ్ల నుంచి ఇంకా తిరిగి రాని విద్యార్థులు


మెడికల్ కాలేజీ విద్యార్థులకు మొదటి సంవత్సరం వసతి కల్పించిన రామప్ప క్వార్టర్స్

భూపాలపల్లి కలెక్టరేట్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వైద్య విద్యను అభ్యసిస్తున్న వారికి సౌకర్యాలు కరువయ్యాయి. వసతి కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. భూపాలపల్లిలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల విద్యార్థులకు వెతలు తప్పడం లేదు. హాస్టల్ సౌకర్యం లేక వారు సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలో తరగతులకు వారు దూరమవుతున్నారు.

భూపాలపల్లిలోని 250 పడకల ఆస్పత్రి భవనంలో గత ఏడాది మెడికల్ కాలేజీ ప్రారంభమైంది. వంద మంది ఈ కాలేజీలో అడ్మిషన్లు పొందారు. వీరిలో తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన 85 మంది ఉండగా, 15 మంది విద్యార్థులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చారు. హాస్టల్ కోసం సొంత భవనం లేకపోవడంతో భూపాలపల్లిలోని సింగరేణి రామప్ప క్వార్టర్స్‌లో వీరితోపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అధికారులు వసతి కల్పించారు. మొదటి సంవత్సరం వంద మందితో ప్రారంభమై దిగ్విజయంగా మెడికల్ కాలేజీ సాగగా రెండో సంవత్సరంలో విద్యార్థులకు వసతి కరువైంది. ఈ క్రమంలో మొదటి సంవత్సరం ముగిసిన తర్వాత సెలవులు రావడంతో విద్యార్థులు అందరూ తమ ఇళ్లకు వెళ్లారు. మరోవైపు నీట్ కౌన్సెలింగ్ జరుగుతుండటం మొదటి సంవత్సరం విద్యార్థులు కాలేజీకి వస్తుండటంతో వారికి గతేడాది కేటాయించిన హాస్టల్స్‌ను కేటాయించాల్సి ఉంది. దీంతో రెండో సంవత్సరం విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వారికి రామప్ప క్వార్టర్స్ కేటాయించేందుకు సింగరేణి సంస్థ ససేమిరా అంటోంది. సెలవులు ముగిసినా విద్యార్థులకు వసతి ఏర్పాట్లు చేయకపోవడంతో వారు ఇళ్ల వద్దే ఉంటున్నారు. హాస్టల్ ఏర్పాటులో కాలేజీ ప్రిన్సిపాల్ చేతులు ఎత్తివేయడంతో చేసేందేం లేక కొంత మంది విద్యార్థులు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వద్దకు వెళ్లి తమ గోడు చెప్పుకుంటున్నారు.


భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీ

హాస్టల్ ఏర్పాటుపై నిర్లక్ష్యం!

రెండో సంవత్సరం వైద్యవిద్యార్థులకు వసతి కల్పించడంతో కాలేజీ ప్రిన్సిపాల్ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. హాస్టల్ ఏర్పాటులో మీనమేషాలు లెక్కిస్తుండటంతో విద్యార్థులకు తీవ్ర అసౌకర్యానికి గురికావాల్సి వస్తోంది. తెలంగాణ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన యువత ఇక్కడి మెడికల్ కాలేజీలో చదువుతుండగా ఆయన నిర్వాకం వల్ల మన రాష్ట్ర ప్రతిష్ఠ సన్నగిల్లే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఎమ్మెల్యే వద్దకు చేరిన పంచాయితీ

విద్యార్థులకు హాస్టల్ ఏర్పాటుపై కాలేజీ ప్రిన్సిపాల్ నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో విద్యార్థులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆశ్రయించారు. భూపాలపల్లి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ఈ మెడికల్ కాలేజీ విద్యార్థులు తమ గోడును చెప్పుకున్నట్లు తెలుస్తోంది. వీరి ఆవేదనను ఆలకించిన ఎమ్మెల్యే ఈ సమస్య పరిష్కారంపై సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.

వసతికి ఏర్పాట్లు చేస్తున్నాం



భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో రెండో సంవత్సరం విద్యార్థుల వసతి కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. సింగరేణి సంస్థకు చెందిన భవనాలను గుర్తించాం. త్వరలోనే విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పిస్తాం. విద్యార్థులు ఎవరూ అధైర్య పడొద్దు.

- రాహుల్‌శర్మ, భూపాలపల్లి కలెక్టర్

యువకుడికి తీవ్రగాయాలు

కాటారం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని 353(సీ) జాతీయ రహదారిపై నస్తూరుపల్లి సమీపంలో బుధవారం బైక్ అదుపుతప్పి కిందపడ్డ సంఘటనలో బయ్యారం గ్రామానికి చెందిన పసుల గణేష్ గాయపడ్డాడు. గణేష్ తన స్నేహితుడు ఇటీవల కొనుగోలు చేసిన బైక్ తీసుకుని మహదేవపూర్ మండలం మద్దులపల్లికి వెళ్లాడు. తిరిగి వస్తుండగా నస్తూరుపల్లి సమీపంలో రోడ్డుపై అదుపు తప్పి కిందపడిపోయాడు. తలకు గాయాలై స్పృహకోల్పోగా ఇతర వాహనదారులు గమనించి 108అంబులెన్స్‌లో భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

ముమ్మరంగా ఎల్‌ఆర్‌ఎస్ సర్వే

కాటారం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్‌ఆర్‌ఎస్)సర్వే ముమ్మరంగా జరుగుతోంది. పంచాయతీరాజ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి భూమిని, సంబంధిత డాక్యుమెంట్లను బుధవాంం పరిశీలించి సర్వే నిర్వహించారు. కాటారం, గారెపల్లి, పోతులవాయి, కొత్తపల్లి గ్రామాల పరిధిలో 235కి పైగా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులకు సంబంధించి సర్వే పూర్తి చేసి దరఖాస్తుదారుల నుంచి ఆన్‌లైన్‌లో భూమికి సంబంధించి కట్టాల్సిన ఫీజును వసూలు చేశామని అధికారులు తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ సర్వేను ఎంపీవో వీరస్వామి, ఆర్‌ఐ వెంకన్న పర్యవేక్షించారు. ఈ సర్వే కార్యక్రమంలో కార్యదర్శులు సమీర్‌ఖాన్, శంకర్, ఉమాదేవి, కృష్ణవేణి, రాజశేఖర్, శివకుమార్, సురేష్, సాయి, జ్యోత్స్న, నవ్యశ్రీ, ప్రసన్న, సునీత, వంశీకృష్ణ, ప్రవీణ్‌కుమార్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్చరీ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ




కాటారం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): స్పోర్ట్స్ ఫర్ ఆల్ (ఎస్ఎఫ్ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలిండియా లెవల్ స్కూల్ ఛాంపియన్‌షిప్ అండర్-10 కాంపౌండ్ విభాగం విలువిద్య (ఆర్చరీ) పోటీల్లో కాటారం మండల కేంద్రానికి చెందిన రామిళ్ల అనయ ప్రతిను చాటింది. ఈ నెల 15, 16 తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరఫున పాల్గొని రజత పతకాన్ని సాధించింది. ఈ మేరకు ఆ చిన్నారి తండ్రి రాజశేఖర్ తెలిపారు. చిన్నారిని కోచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ అధికారులు అభినందించారు.

ఐటీఐలో ప్రవేశాలు

ఏటూరునాగారం రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ పరిధిలోని గిరిజన విద్యార్థులకు ఐటీఐ కళాశాల ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పీవో చిత్రామిశ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లో శిక్షణను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణానంతరం టాటా కంపెనీలో ఉద్యోగావకాశాలు కల్పిస్తామని తెలిపారు. పదోతరగతి పాసైన గిరిజన విద్యార్థులు ఈ నెల 18న పదో తరగతి మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బొనాఫైడ్, టీసీ, ఆధార్ కార్డుల జిరాక్స్‌లతో మండల కేంద్రంలోని గిరిజన భవన్‌కు రావాలని సూచించారు.

అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నరేందర్



మంగపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా మండలంలోని నర్సింహసాగార్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుంట్ల నరేందర్‌ను నియ మించారు. ఈ మేరకు కలెక్టర్ దివాకర బుధవారం ప్రకటించారు.

కొమరంభీం వర్ధంతిని నిర్వహించాలి

తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్

ఏటూరునాగారం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీల ఆరాధ్యుడు కొమరంభీం వర్ధంతి సభలను గ్రావగ్రారమానా ఘనంగా జరుపుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ కోరారు. మండల కేంద్రంలోని వైజంక్షన్ వద్ద బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన కరపత్రాన్ని ఆవిష్కరించారు.కొమరంభీం ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధిం చుకోవాలని కొనసాగించాలన్నారు. ఈనెల 17 నుంచి 24 వరకు గ్రామాలలో కొమరంభీం వర్ధంతిని పురస్క రించుకొని సభలు నిర్వహించాలన్నారు. ఈనెల 24న ఏటూరు నాగారంలోని వైజంక్షన్ ప్రాంతంలో కొమరంభీం విగ్రహ ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ పొదెం కృష్ణ ప్రసాద్, టీడబ్ల్యూ టీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కోటి రవి, ఆలిండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వంక నరేష్, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు హనుమాన్ పాల్గొన్నారు.

రెస్టారెంట్ తనిఖీ చేసి ఫుడ్ ఇన్‌స్పెక్టర్

భూపాలపల్లి కృష్ణకాలనీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లిలోని ఓ రెస్టారెంట్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు బుధ వారం తనిఖీలు చేశారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రూపేష్ నేతృత్వంలో వంట గదిని పరిశీలించారు. సూప్‌కు వినియోగించే సరుకుల వివ రాలను అడిగి తెలుసుకున్నారు. శాంపిల్స్‌ను సేకరించారు. మహ దేవపూర్ మండలం కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవెళ్లి మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు జరిగినట్లు తెలుస్తోంది.

అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చొరవచూపాలి

ములుగు కలెక్టర్ దివాకర



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని, బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ టీఎస్.దివాకర సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన ఎస్సీఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన వివిధ అంశాలపై చర్చించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, వెంకటాపూర్, మంగపేట మండలాల్లోని భూముల కేసుల్లో విచారణ చేపట్టాలని తహసీల్దార్లను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమదృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎస్సీఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లలో అందిస్తున్న మెనూ ప్రదర్శించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎస్సీఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశాన్ని ప్రతి మూడునెలలకోసారి నిర్వహించాలని డీఎస్సీడీవోను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా జన్ను రవి, చింత కృష్ణ, బానోత్ రామునాయక్, మురుకుంట్ల నరేందర్, సునారికాని రాంబాబులను నియమించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్‌జీ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఎంహెచ్‌వో అప్పయ్య, డీపీవో సురేష్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్‌రెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ రాములు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్కూటీ డిక్కీనుంచి నగల అపహరణ

భూపాలపల్లి కృష్ణకాలనీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్‌లో దొంగలు చేతివాటం ప్రదర్శించారు. తాకట్టులో ఉన్న నగలను విడిపించుకున్న కొద్దిసేపటికే చోరీ చేశారు. భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. మంజూర్ నగర్‌లోని థౌజండ్ క్వార్టర్స్‌లో నివాసముంటున్న సలీంద్ర అరుణ-శ్రీనివాస్ దంపతులు ఆరు తులాల బంగారాన్ని గతంలో బ్యాంకులో తాకట్టుపెట్టారు. దానిని విడిపించుకొనేందుకు అరుణ తన కుమారుడు విజయ్ కుమార్‌తో కలిసి మంగళవారం సాయంత్రం అంబేద్కర్ కూడలిలోని యూనియన్ బ్యాంకుకు వెళ్లారు. బంగారాన్ని విడిపిం చుకొని బ్యాగులో పెట్టుకున్నారు. దీంతోపాటు ఒక సెల్‌ఫోన్‌ను స్కూటీ డిక్కీలో పెట్టి ఇంటికి బయల్దేరారు. మార్గం మధ్యలో మంజూర్‌నగర్ వద్ద ఓ మెడికల్ షాపులో మందులు కొనుగోలు చేసేందుకు స్కూటీని పక్కకు పార్క్ చేశారు. కొద్దిసేపటికే వచ్చే చూసేసరికి స్కూటీ డిక్కీ ఓపెన్ చేసి ఉంది. అందులోని బ్యాగు కనిపించలేదు. బంగారు నగలు అపహరణకు గురైనట్లు గుర్తించిన వారు చుట్టు పక్కల, మార్గం గుండా వెతికినా ఎక్కడా దొరకలేదు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ నరేష్‌కుమార్ తెలిపారు.

గుడుంబా స్థావరాల పై దాడులు

మల్హర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. మండల కేంద్రమైన తాడిచర్ల, కాపురం, మల్లారం గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి ఆరు వందల లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేశారు. 20 కేజీల చక్కెర, ఎనిమిది లీటర్ల గుడుంబా స్వాధీనపరుచుకొని నాలుగు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇద్దరు గుడుంబా నిర్వాహకులను అరెస్టు చేసినట్లు చెప్పారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ వరంగల్ అంజన్‌రావు, డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు.

పోచమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన

మహాముత్తారం, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కొత్తముత్తారంలో పోచమ్మ గుడి నిర్మించడానికి బుధవారం శంకుస్థాపన చేశారు. గ్రామ పెద్దల సమక్షంలో పూజారులు పాత గుడిలో ఉద్వాసన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి సదానందాచారి, గ్రామ పెద్దలు గుంపుల రామయ్య, జయపాల్‌రెడ్డి, కొండ రామచంద్రం, ఓదెలు, బపు, దొడ్ల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

గోవులను పట్టుకున్న బీజేపీ నాయకులు

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ములుగు మండలంలోని జంగాలపల్లి నుంచి ములుగు వైపు ట్రాలీ ఆటోలో తరలిస్తున్న 11 గోవులు, మూడు ఎద్దులను బీజేపీ నాయకులు బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో పట్టుకున్నారు. ఈసందర్భంగా బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ మాట్లాడుతూ గోవుల రవాణా చట్టబద్ధ నేరమని అన్నారు. గోవులను రవాణా చేస్తున్న వాహనాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ముక్కోటి దేవతలు గోవులో ఆవహించి ఉన్నాయని, అలాంటి జీవులకు జీవంగా ఉన్న వాటిని చంపడం నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంతిరెడ్డి రాకేష్‌రెడ్డి, దేవిరెడ్డి ఇంద్రసేనారెడ్డి, కల్లెపు ప్రవీణ్, తుమ్మ అజయ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : బీఆర్ఎస్

టేకుమట్ల, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రైతులకు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి విమర్శించారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చి, విస్మరించిందని విమర్శించారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. టేకుమట్ల మండలంలో ప్రతి గ్రామంలో కేవలం 40 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని, మిగతా 60 శాతం మందికి సాకులు చెబుతూ మొండిచేయి చూపించారని మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల నాయకులు ఉద్దమారి మహేష్, బిల్లకంటి ఉమేందర్‌రావు, మారం లింగారెడ్డి, మేకల రాజు, గువ్వాడి లక్ష్మణ్, ఎమ్డీ.అక్రం, శ్రావణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవరాంపల్లిలో సందల్ ఉత్సవం

కాటారం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవరాంపల్లిలో బుధవారం రాత్రి హజ్రత్ దస్తగీర్ గౌసే ఆజం సందల్ ఉత్సవం ఘనంగా సాగింది. కొన్నేళ్ల క్రితం దేవరాంపల్లి, శంకరంపల్లి సరిహద్దుల్లో గుంషావలీ బాబా, పిర్‌పాదే సాహెబ్, గౌసే ఆజం బాబా దర్గాలుగా వెలిశాయి. గంధం (సందల్) తెచ్చే ఉత్సవంలో పలు గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని మొక్కులు చెల్లించుకుని మతసామరస్యాన్ని చాటుకున్నారు. గురు, శుక్రవారాల్లో ఉర్సు ఉత్సవాలు జరుగుతాయని, ప్రజలు దర్గాను సందర్శించాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగజాల అశోక్, మాజీ ఉపసర్పంచ్ రమ్య శ్రీతిరుపతి, నిర్వహకులు, దర్గా కమిటీ సభ్యులు మహ్మద్ హసన్, షేక్ సోహైల్, ఎండీ అంకూస్, దేవేందర్, రఫీక్, తాజ్, గౌస్, హబీబ్, ఖమర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై చొరవతో స్వగ్రామానికి..

వెంకటాపూర్ అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీగా ఉండే పోలీసులు ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ చూపిన చొరవే ఇందుకు నిదర్శనం.

మండలంలోని పెరుకపల్లి గ్రామంలో గాజబోయిన సమ్మయ్య అనే రైతు కుటుంబంతో సహా జీవనం కొనసాగించేవాడు. అతడికి ఉన్న 12ఎకరాల భూమిలో వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఈక్రమంలో అదే గ్రామానికి చెందిన మాదం శివ అనే యువకుడు సమ్మయ్య కుటుంబాన్ని అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టడం మొదలుపెట్టాడు. పలుమార్లు గ్రామస్థుల సమక్షంలో పంచాయతీ జరిగినప్పటికీ శివ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. అంతటితో ఆగకుండా శివ సమ్మయ్య కుటుంబానికి రోజురోజుకూ మనశ్శాంతి లేకుండాచేస్తూ వచ్చాడు. ఈనేపథ్యంలో శివ వేధింపులు తట్టుకోలేక నాలుగు ఏళ్ల క్రితం సమ్మయ్య తన 12 ఎకరాల భూమి, ఇల్లును వదిలిపెట్టి కుటుంబం సహా భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి వలస వెళ్లాడు. కొంతకాలం అక్కడ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు, అయితే ఇటీవల కాలంలో పెరుకపల్లికి చెందిన ఓ మహిళ పట్ల మాదం శివ అసభ్యకరంగా ప్రవర్తించి జైలుపాలు అయ్యాడు. ఈక్రమంలో స్థానిక ఎస్సై సతీష్ విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో సమ్మయ్య కుటుంబం ఉదంతం ఆయన దృష్టికి వచ్చింది. దీంతో ఎస్సై సమ్మయ్య కుటుంబాన్ని పిలిపించి ఆయన మాట్లాడారు. నేనున్నా అంటూ భరోసా కల్పించగా సమ్మయ్య కుటుంబంతో సహా రెండురోజుల క్రితం సొంత గ్రామానికి చేరుకున్నారు. ఈవిషయం తెలుసుకున్న ఎస్సై సతీష్ బుధవారం గ్రామానికి చేరుకుని సమ్మయ్యతో మాట్లాడి గతంలో వారు వదిలివెళ్లిన 12ఎకరాల భూమి వద్దకు పోలీసుల సమక్షంలో ట్రాక్టర్‌తో సాగు చేయడం ప్రారంభించారు. దీంతో ఎస్సై సతీష్‌కు గ్రామస్థులు, మండల ప్రజలు అభినందనలు తెలిపారు. అదేవిధంగా బాధిత కుటుంబం సైతం ఎస్సైకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. సొంత గ్రామానికి రావడం ఆనందంగా ఉందని సమ్మయ్య కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.


సమ్మయ్యతో తన భూమిని సాగు చేయిస్తున్న ఎస్సై సతీష్

ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

ములుగు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈసందర్భంగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని విద్యాహక్కు చట్టం, బాల్య వివాహాలు, ఆడపిల్లల పట్ల చూపుతున్న వివక్షతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు బానోత్ స్వామిదాస్, రాచర్ల రాజ్‌కుమార్, పాఠశాల హెచ్ఎం ఉమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వే పనులను అడ్డుకున్న రైతులు

కాటారం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని గారెపల్లి నూతన రిజర్వాయర్ నుంచి చిద్నెపల్లి, ప్రతాపగిరి జీపీల పరిధిలోని చెరువులకు నీరందించేలా ప్రతిపాదించి కాల్వలను నిర్మించడానికి అధికారులు బుధవారం సర్వే చేస్తుండగా కొందరు రైతులు అడ్డుకున్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రిజర్వాయర్ ద్వారా తమ చెరువులకు నీరందిస్తే చాలని సన్న, చిన్నకారు రైతుల పొలాలను సర్వే చేసి మధ్యలో నుంచి కాల్వలు తీయడం సరికాదని వాదించారు. సబ్‌కలెక్టర్, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రాజబాపు, రమేష్, కిష్టయ్య, మాధవ్, పర్వతాలు, పోచయ్య, లింగయ్య, సమ్మయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

మొగుళ్లపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో గల పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి కుమారస్వామి అన్నారు. మండలంలోని అంకు షాపు రం, మొట్లపల్లి గ్రామాల్లో ఆయన బుధవారం పర్యటించి పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ వచ్చేనెల 14వతేదీ వరకు గ్రామాల్లో టీకాల కార్యక్రమం జరుగు తుందని, రైతులు, పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ గోపాలకృష్ణ, స్థానిక పశువైద్యాధికారి రాకేష్‌శర్మ, అసిస్టెంట్ పశువైద్యాధికారి శారద, గోపాలమిత్రలు శ్రీనివాస్, చిరంజీవి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ములుగు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ములుగులోని లారీ ఆఫీస్ ప్రాంతం, జగ్గన్నపేట గ్రామంలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ వెంకటరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతు పనులు జరుగనున్న నేపథ్యంలో లారీ ఆఫీస్ ప్రాంతంలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకు, జగ్గన్నపేట గ్రామంలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. ఈవిషయాన్ని వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

మత్స్యకారులు వ్యాపారులుగా ఎదగాలి

తాడ్వాయి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): చేపల పెంపకంతో మండలంలోని మత్స్యకారులు వ్యాపారులుగా ఎదగాలని ఎంపీడీవో సుమనవాణి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు సిద్దబోయిన సురేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో సుమనవాణి పాల్గొని 96చెరువులకు ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీలోని 96చెరువులకుగాను 6లక్షల3వేల240 చేపపిల్లలను మత్స్యకారులకు పంపిణీ చేయడం జరిగిందని, దీంతో మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈకార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి రమేష్, పెసా జిల్లా కోఆర్డినే టర్ కొమురం ప్రభాకర్, ఆయా గ్రామాల మత్స్యసంఘాల అధ్యక్షులు బంగారి సాంబయ్య, చర్ప చంద్రశేఖర్, మల్లెల నాగేశ్వర్‌రావు, మనోహర్, అల్లెం సంజీవ్, వట్టం విశ్వనాథం, పెసా మొబిలైజర్లు, అల్లెం నవీన్, సిద్దబోయిన నర్సింగరావు, ఎల్లబోయిన నగేష్, గ్రామపంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నేతల పరామర్శ

ములుగు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ములుగు మండలంలోని జంగాలపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నీరటి సమ్మయ్య, రాజు కుటుంబాలను బుధవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈసందర్భంగా బాధిత కుటుంబాలకు రూ.5వేలచొప్పున ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్, నాయకులు కూనూరు అశోక్, జగన్, నలుబోలు శ్రీధర్, బొచ్చు భిక్షపతి, గుండ మొగిలి, బొడియ భిక్షపతి, జనగాం శ్రీను, లక్ష్మణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలి

మొగుళ్లపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మార్సీలో నిర్వహించిన ఫిజియోథెరపీ సేవలను ఆయన సందర్శించి మాట్లాడారు. మండలంలోని మేదరమెట్ల, పిడిసిల్ల, ములుకలపల్లి, మొగుళ్లపల్లిలోని విద్యార్థులు పాల్గొని సేవలను వినియోగించుకున్నట్లు తెలిపారు. శారీరక వైకల్యం కలిగిన 18ఏళ్లలోపు దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా ఫిజియోథెరపీ చికిత్స ప్రతి బుధవారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ రమాదేవి, ఐఈఆర్పీలు సదయ్య, సురేందర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ చంద్రమౌళి, కంప్యూటర్ ఆపరేటర్ వేణు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఆస్తి తగాదా.. పది మందిపై కేసు

గణపురం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆస్తి పంపకాల్లో అన్నదమ్ముల కుటుంబాల్లో ఘర్షణ చోటుచేసుకొని పది మందిపై కేసు నమోదైన సంఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుద్దారం గ్రామానికి చెందిన గంధం సమ్మయ్య మొదటి భార్యకు కుమారులు కుమారస్వామి, పరమేష్ ఉన్నారు. మొదటి భార్య మృతి చెందగా వెంకటలక్ష్మిని వివాహం చేసుకున్నాడు. రెండో భార్యకు కూతురు తోపాటు కుమారుడు నరేష్ ఉన్నారు. అయితే ఆస్తి పంపకాల్లో ఇటీవల గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రెండో భార్య కొడుకు నరేష్ మొదటి భార్య కుమారులను చంపుతానని బెదిరించగా మంగళవారం సాయంత్రం వారు ఇల్లు వదిలి బంధువుల ఇంటికి వెళ్లారు. అదే రాత్రి నరేష్ తన బంధువులు పది మందితో కలిసి కుమారస్వామి, తన తమ్ముడి ఇంటిపై అర్ధరాత్రి సమయంలో దాడి చేశాడు. ఇంట్లో చొరబడి వస్తువులు ధ్వంసం చేశాడు. ఈ మేరకు కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి ఇంటిపై దాడి చేసిన నరేష్, గణేష్, దేవేంద్రా, శంకరమ్మ, హరీ శ్, తిరుపతి, గణపతి, సురేష్, సమ్మయ్య లక్ష్మిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎన్‌హెచ్ఆర్‌సీ కార్యవర్గం ఎన్నిక

మహదేవపూర్, అక్టోబరు 16 : జాతీయ మానవ హక్కుల మండలి మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. ఎన్‌హెచ్ఆర్‌సీ ఎన్‌జీవో జాతీయ అధ్యక్షులు అయిలేని శ్రీనివాసరావు సూచనల మేరకు మండల కమిటీ ఎన్నిక జరిగిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ సభ్యులు కొరిపెల్లి ప్రశాంత్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా సుంకె మధు, ప్రధాన కార్యదర్శిగా గోగుల నాగేందర్, ఉపాధ్యక్షులుగా మెరుగు నరసింహస్వామితో పాటు కమిటీ సభ్యులుగా మోతె సాంబయ్య, తుడిచెర్ల దుర్గయ్య, పత్తి మల్లేష్, తాండ్ర వెంకటరమణ, మోటం వెంకటేశ్వర్లు, వెన్నంపల్లి మహేష్, కారెంగుల బాపురావును నియమించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగాల రామయ్య, మండల అధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్, ఇమ్మడిశెట్టి రాజేందర్ పాల్గొన్నారు.